# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 11 జూలై 2024 **తెలంగాణ ప్రాంతీయం**




# ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, జూలై 10:-(నినాదం న్యూస్)** సమస్యలతో వచ్చే ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ సందర్శించి కార్యాలయం ఉద్యోగుల హాజరు రిజిస్టర్ పరిశీలిన చేసి వివరాలు తెలుసుకున్నారు. అలాగే తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఉద్యోగులతో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 9:30 గంటలకల్లా ప్రతిఒక్కరూ ఆఫీసులో ఉండాలని అలాగే భూమి సమస్యలతో వచ్చిన రైతుల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారం చేయాలన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ పనులు కూడా వెంటనే జరిగేలా ప్రజలకు సహకరించాలని కోరారు. అలాగే ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణిలోని ఫిర్యాదులను తమ పరిధిలోని సమస్యలను గ్రహించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సబ్ ట్రెజరీ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. కార్యాలయ వెనుక భాగం ప్రధాన మురుగు కాల్వను పరిశీలించారు.





# కనీస వేతన చట్టాన్ని.. అమలు చేయాలి

**కేసముద్రం జూలై 10 (నినాదం న్యూస్)** కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కార్మికుల డిమాండ్స్ 'డే' సందర్భంగా బుధవారం పలుచోట్ల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కేసముద్రం మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ ముందు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, గ్రామపంచాయతీ కార్మికులు,ఐకెపి వివో ఏలు, స్కావెంజర్స్, మిడ్ డే మీల్స్ కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత 10 ఏళ్లుగా సాగించిన సంస్కరణలు , ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ హూ విల్లు ఊరుతున్నది .ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లాక్ లను వేలానికి పూ ను కున్నది. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించిన యజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించింది. కార్పొరేట్ ,మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉంది. బిజెపి ప్రభుత్వం అనుసరించిన ఉద్యోగ ,కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని, కేంద్ర, బీజేపీ విధానాలను నివారించి కార్మిక హక్కులను -మిగతా 2లో





# అరచేతిలో అందం

**-అతివల మనస్సు దోచు కుంటున్న మెహందీ - మార్కెట్లో అందుబాటులోకి వివిధ రకాల కోన్స్**

**-గోరింటాకు పైనే ఆసక్తి చూపుతున్న యువతులు**

**కాటారం జూలై 10 నినాదం న్యూస్**

అందానికి, ఆనందానికి ప్రతీకగా నిలుస్తోంది మెహందీ... వివాహాలు, శుభకార్యాలు పండుగలకు అతీవల చేతుల్లో మెహందీ. మెరిసి పోతుంది.. మెహందీ పెట్టుకోవడం సాంప్రాదా యంగా మారిపోయింది.. ఎన్నో రకాల కోన్స్ లభిస్తుండగా, బ్యూటీ పార్లలో కూడా వివిధ రకాల డిజైన్లు చేతులపై వేస్తున్నారు.. కొత్త పెళ్ళి కూతూర్లను వివిధ రకాల డిజైన్ల మెహందీతో మురిసి పోయే విధంగా ముస్తాబు చేస్తున్నారు. ఆషాఢ మాసంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతోంది.

కాటారం మండల కేంద్రంలోని గారెపల్లిలో పలువురు మహిళలు మెహందీ (గోరింటాకు పెట్టుకోవడం) వేడుకలను నిర్వహించు కోవడంపై "నినాదం" పూర్తి వివరాలు సేకరించింది. ఈవేడుకలలో మహిళలు నృత్యాలు చేసి



చూపరులను ఆకట్టుకున్నా. గోరింటా పండింది.. కొమ్మా లేకుండా.. ఈపాట గతంలో ఓసినిమా లో వినుంటాం. ఈపాటలో ప్రామాణికం ఎంత ఉందో తెలియదు కానీ ఆషఢంలో అతివలు గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ మాత్రం ఇంకా కొనసాగుతుంది. సాధారణంగా మహిళలు సౌందర్యానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుంటారు. ముఖ సౌందర్యంతో పాటు చేతులు, కాళ్ళను కూడా సాంగారించుకుంటారు. ఆషాఢంలో అయితే గోరింటాకు పెట్టుకుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో గోరింటాకు చెట్లు కనుమరుగవు తున్నాయి. గ్రామాల్లో అరుదుగా కనిపిస్తున్నాయి. దీంతో చేతులకు మైదాకు స్థానంలో రంగు 'కోన్'లు అందుబాటులోకి వచ్చాయి. అందమైన, ఆకర్షణీయమైన ఢిజైన్లతో చేతులను సింగారించుకోవచ్చు.

**ప్రత్యేకతలెన్నో..** ఆషాఢ మాసాన్ని పురణాల ప్రకారం శూన్యమాసంగా పిలుస్తారు. ఈమానంలో ఎలాంటి శుభకార్యాలు, ఇతర ఏరకమైన కొత్త పనులకు శ్రీకారం చుటాట ఇదే మాసంలో పార్వతీదేవి చేతులకు మైదాకు పెట్టుకుందనేది. అప్పటి నుంచి ప్రతి ఆషాఢ మాసంలో మహిళలు చేతులకు మైదాకు పెట్టుకుంటారు. మైదాకు మంచిగా పండితే మంచి మొగుడొస్తాడనే అనాది నుంచి కూడా ప్రచారంలో ఉంది. మైదాకు పెట్టుకున్న మహిళల చేతులు బాగా పండితే రుతు క్రమంలో మార్పులు యాధాస్థితికి చేరుకుంటాయని అంటారు. నాడీ వ్యవస్థ నక్రమంగా పని చేస్తుందని పండితులు చెబుతున్నారు..

**ఉపయోగాలెన్నో..** వైజ్ఞానికం, వైద్యశాస్త్రం ప్రకారం మైదాకు(గోరింటాకు) ఏడాదికి ఒకసారి పెట్టుకుంటే మంచిది. వేసవి అనంతరం వచ్చే వర్షకాలంతో మహిళల శరీరాల్లో అనేక రకాలైనా మార్పుటు చోటుచేసుకుంటాయి. అందుకే ఆషాఢ మాసంలో ఒకమారు చేతులకు గోరింటాకు పెట్టుకుంటే రుతుక్రమంతో పాటు ఎలాంటి బ్యాక్టీరియానైనా తట్టుకునే శక్తి పెరుగుతుందని వైద్యశాస్త్రం చెబుతోంది. మెదడులోని నాడీ వ్యవస్థ అరచేతికి అనుసంధానంగా ఉంటుంది. చేతి వేళ్ళకు.. అరచేతి భాగంలో మైదాకు పెట్టుకుంటే ఇతర రోగాలు ధరిచేరవని సూచిస్తున్నారు. అంతేగాకుండా శరీరంలో ఉన్న వేడిమిని కూడా తొలగిస్తుంది.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేద్దాం

**కోదాడ పట్టణ డిఎస్పి శ్రీధర్ రెడ్డి**

**కోదాడ,జూలై 10(నినాదం న్యూస్):** గంజాయి ఇతర మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిరోధించడానికి కోదాడ పట్టణంలోని జూనియర్ డిగ్రీ పిజీ కళాశాల ప్రిన్సిపాల్ లు సహకరించాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి కోరారు. బుధవారం గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, పట్టణం, పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి అన్ని జూనియర్ ,డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్స్ తో సమావేశం నిర్వహించారు.ప్రతి నెల మూడో బుధవారం పోలీసులు ఆధ్వర్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏదైనా ఒక కళాశాలలో లేదా స్కూల్లో గంజాయి మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆయా విద్యా సంస్థల సహకారాన్ని కోరారు. ప్రతి కళాశాలలో, పాఠశాలలో తప్పక మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీ ఒకటి ఏర్పాటు చేసి గంజాయి మాదకద్రవ్యాల యొక్క దుష్పరిమాణాల గురించి అలాగే దాని యొక్క ఎఫెక్ట్ సమాజంపై ఎలా ఉంటుంది అనే విషయంపై విద్యార్థులందరికీ నిరంతరం అవగాహన కల్పించే విధంగా అటు కమిటీలు వ్యవహరించాలని ఈ సందర్భంగా డి.ఎస్.పి కోరారు. కళాశాలలో ప్రతినెల ఒకసారి కళాశాలకు సంబంధించిన టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి మాదకద్రవ్యాల నిరోధన గురించి, అటువంటి వాటికి లోనైనా విద్యార్థులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండే విధంగా తగు సూచనలు చేశారు. ఈ డ్రగ్స్ మహమ్మారిని అనేది ఎట్టి పరిస్థితుల్లో కోదాడ పరిధిలోని కళాశాల పరిసరాలలో లేకుండా చేయడానికి విద్యా సంస్థల సహకారాన్ని కోరారు. కోదాడ పట్టణ సీఐ రాము, రూరల్ సీఐ రజిత పాల్గొన్నారు.



# కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ రంగాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి .నేషనల్ మానిటైజేషన్ పైపులైను రద్దు చేయాలి. కార్మికులందరికీ కనీస వేతనం నెలకు రూ. 26000/లు నిర్ణయించాలి. అంగన్వాడి టీచర్స్కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు ఇవ్వాలి. ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలి. ప్రతి కార్మికుడికి 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని. అంగన్వాడి, గ్రామపంచాయతీ, మధ్యన భోజన, ఐకెపి వివో ఏ, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలి. జీవో నెంబర్ ఐదుని సవరించాలి. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి. పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలి. ఐకెపి వివో ఏలకు కనీస వేతనాలు అమలు చేయాలి. వివిధ ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు వెంటనే చెల్లించాలి. కనీసం వేతనాలు అమలు చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హైయర్ పెన్షన్ చెల్లించాలి. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. 73 షెడ్యూలు పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలి. కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే సలీమా ఎం రజిని కే నిర్మల డి జ్యోతి సుగుణ దేవేంద్ర రజిత కనక లక్ష్మి మంగీలాల్ కొమురయ్య శ్రావణ్ సుశీల స్వరూప భాష మియా సురేష్ ప్రకాష్ రాజేష్ వెంకన్న పెంటయ్య రాజశేఖర్ శ్రావణ్ బోజియా వెంకన్న యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు,ఆశాల ధర్నా

**భీమదేవరపల్లి జూలై 10 (నినాదం న్యూస్)**

ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మె చేసిన తమ డిమాండ్లను పరిష్కరించలేదని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో పరిష్కరిస్తామన్న తమ సమస్యలను ఏడు నెలలైనా పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలతో పాటు, ఆన్లైన్ వర్క్ తో పెరిగిన పనిభారాన్ని తగ్గించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పని భారం ఎక్కువై చనిపోయిన ఆశ కార్యకర్తలకు 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడి టీచర్లు, ఆయాలను విధులకు రావద్దని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అంగన్వాడి టీచర్లు వాపోయారు. 65 సంవత్సరాల నిండిన అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దశదిన కర్మలో పాల్గొన్న ఎంపీ ఈటెల

**అల్వాల్, జులై 10 (నినాదం న్యూస్)**

మల్కాజ్గిరి నియోజకవర్గ కోకన్వీనర్ మల్లికార్జున గౌడ్ తండ్రిగారి పిండి కూర జనార్ధన్ గౌడ్ దశదినకర్మకు హాజరైన మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, దండుగుల వెంకటేష్, మాణిక్య రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, అజయ్ రెడ్డి , తూప్రాన్ లక్ష్మణ్, వినయ్ కుమార్, అనిల్ రాజు , అజయ్ రెడ్డి, పాల్గొన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు

**మునగాల,జూలై 10(నినాదం న్యూస్):**



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మునగాల మండల కేంద్రంలోని వివిధ విభాగాలుగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలను ఆదర్శ పాఠశాలలను మునగాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు , మండల అభివృద్ధి అధికారి శ్రమేష్ దీన్ దయాల్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పారిశుద్ధ్యము మధ్యాహ్న భోజనము, హాస్టల్ పిల్లలకు ఏర్పాటు చేస్తున్నటువంటి భోజన వసతి సౌకర్యాల గురించి తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని మరియు మునగాల ఆదర్శ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నటువంటి బాలికల వసతి గృహాన్ని కలియ తిరిగి పారిశుద్ధ్యము మరియు మురుగునీటి నివారణ గురించి పలు సూచనలు సలహాలు ఇస్తూ ప్రతివారం ఏదో ఒక రోజు ఆకస్మిక తనిఖీ చేస్తామని ఇప్పుడు చేసిన సూచనలు అన్నింటిని అధిగమించి విద్యార్థిని విద్యార్థులకు మంచి రుచికరమైన పరిశు



భ్రతతో కూడినటువంటి ఆహార పదార్థాలను అందించాలని మురుగునీరు నిర్వహణ, మంచినీటి సరఫరా వర్షాకాలం మరియు దోమలు విజృంభించడంతో పలు రకాల అంటు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల మరియు కళాశాలల ప్రిన్సిపల్ శ్సాయి ఈశ్వరి, కేజీబీవీ ఎస్ఓ సునీత రాణి మునగాల మండల పి ఆర్ టి యు అధ్యక్షులు కాసాని నాగేశ్వరావు గర్ల్స్ హాస్టల్ మరియు షెడ్యూల్ కులాల హాస్టల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన కొమరం భీం జిల్లా బిజెపి నాయకులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 10 (నినాదం న్యూస్)**



గోలేటి సింగరేణి ఓపెన్ కాస్ట్ భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్,లీగల్ సెల్ జిల్లా నాయకులు జుమ్మడి రాజేష్ అనంతరం బెల్లంపల్లి ఏరియాలోని భూనిర్వసితులకు జరుగుతున్నా అన్యాయం గురించి తెలిపారు. గతంలో సాండ్ స్టవింగ్ భూ నిర్వాసితులకు అవార్డు ఎంక్వయిరీలో ఒక ఎకరానికి సింగరేణి ఇస్తున్న నష్టపరిహారం తెలపకు ండా సుమారు లక్ష రూపాయలకు అవార్డు ఆమోదం తెలిపారు. నర్సాపూర్ ఎక్స్టెన్షన్ విషయంలో కూడా రైతులకు నిర్దిష్టమైన ధర తెలపకుండానే రెవెన్యూ మరియు సింగరేణి అధికారులు రైతులకు అన్యాయం చేశారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి ఓపెన్ కాస్ట్ పరిధిలోని సోనాపూర్,గోలేటి, అబ్బాపూర్ లలో ఇల్లు, భూములు కోల్పోతున్న రైతులు వందల సంవత్సరాల నుంచి భూమి సాగు చేస్తు జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజన, ఎస్సి, బిసిలేనని వీరిని జిల్లా కలెక్టర్,సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని,ప్రతి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగము,ఎకరానికి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. బహిరంగ మార్కెట్లో ఎకరానికి 20 నుంచి 30 లక్షల రూపాయలు నడుస్తుందని విజ్ఞప్తి చేయగా స్పందించిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# టిమ్స్‌ను త్వరగా అందుబాటులో తీసుకొస్తాం

## కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**అల్వాల్ జులై 10 (నినాదం న్యూస్)**

అల్వాల్‌లోని ముత్యాలమ్మ గుడి ఎదురుగాబొల్లారంలోని టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం పరిశీలించారు. నిర్మాణ ఇంజనీర్లు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహి ంచారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ నాణ్యత పరంగా ఎలాంటి లోపాలు లేకుండా నిర్మాణం చేపట్టాలని ఇంజనీర్లకు సూచించారు. వీలైనంత తొందరగా ఆస్పత్రి నిర్మాణం ఎక్కడ చిన్నపాటి లోపం లేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన ఎన్ని బ్లాకులు ఏ బ్లాక్ ఎక్కడ ఉంటాయని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుంది ప్రజల ఆరోగ్యం కోసం పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయిస్తుంది అని అన్నారు. ఇప్పటివరకు సరైన సమయంలో పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని వచ్చే సంవత్సరం సెప్టెంబర్ వరకు హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు ఇంజనీర్లు ఎమ్మెల్యే తో వివరించారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని కార్పొరేటర్ స్థాయిలో నిర్మాణం చేపడుతుంది కార్పొరేటర్ స్థాయికి మించి వైద్యం అందించడానికి టిమ్స్ హాస్పిటల్ సనద్ధమవుతుంది,అదేవిధంగా ఈ టీమ్స్ ఆసుపత్రి ద్వారా చుట్టుపక్కల ఉన్న రెండు మూడు జిల్లాల పేద ప్రజలకు వైద్యం అందుతుంది చాలా సంతోషమని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. వెయ్యి నుండి 1200 వందల పడుకలకు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది ప్రజలకు మరింత సదుపాయంగా ఉండే ఉద్దేశంతోనే ఆసుపత్రిని 1400 పడకలకు పెంచే విధంగా మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలాగా నా వంతు కృషి చేస్తానని శాసనసభ్యులు శ్రీ గణేష్ హామీ ఇచ్చార. ఈ కార్యక్రమంలోనిర్మాణఇంజనీరులు, అధికారులు,కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**- పార్టీని దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలి**
**- సీనియర్ నాయకులంతా పార్టీ ఐక్యత కొరకు పాటుపడాలి**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య**

**భీమదేవరపల్లి జూలై 10 (నినాదం న్యూస్)**



త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించేందుకు నాయకులు సిద్ధంగా ఉండాలని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకంమై ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఐక్యత చాటుతామని అన్నారు. ఎన్నికల ముందు పార్టీ శ్రేణులను కొందరు గందరగోళ పరిచే ఆవకాశం ఉందన్నారు. అలాంటి వాటిని తిప్పికొట్టే విధంగా పని చేయాలని కోరారు. తమ ప్రభుత్వం పని చేస్తుంటే కాళ్లలో కట్టే పెట్టినట్లు మండల కాంగ్రెస్ పై కొందరు వ్యక్తులు కావాలని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మండల కాంగ్రెస్ లో ఎంతమంది సీనియర్ నాయకులం ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలల్లో గందరగోళం సృష్టించడానికే అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ముందున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని, పార్టీ కోసం కష్టపడ్డ వారికే, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉంటుందని, అధిష్టానం చెప్పిన విషయాన్ని మరవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని, మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఆ కుట్రలను భగ్నం చేయాలని కోరారు.

# వనజీవి రామయ్య స్ఫూర్తితో లక్ష విత్తనాలు సేకరణ పూర్తి

**- త్వరలో సీడ్స్ బాల్స్**
**- గుట్టలపై, రోడ్డు కిరువైపులా చల్లే కార్యక్రమం శ్రీకారం..**

**మిర్యాలగూడ, జూలై 10:-(నినాదం న్యూస్ )**
మిర్యాలగూడ పాత వ్యవసాయ మార్కెట్లో సిరీస్ చెట్టు విత్తనాలు సేకరణను గాంధీ నగర్ యూత్ బుధవారం పూర్తి చేసింది. సిరిస్ చెట్టు తన స్థానిక ఆవాసాలలో కీలకమైన పర్యావరణ పాత్రను పోషిస్తుంది, విభిన్న వన్యప్రాణుల జాతుల కోసం ఆహారం, ఆశ్రయం, గూడు కట్టుకునే ప్రదేశాలను అందిస్తుంది. దీని దట్టమైన ఆకులు పక్షులు, క్షీరదాలు, కీటకాలకు నీడను, ఆశ్రయాన్ని అందిస్తాయి, అయితే దాని లోతైన మూల వ్యవస్థ మట్టిని స్థిరీకరించడానికి, కోతను నిరోధించడానికి, శుష్క వాతావరణంలో నీటి నిలుపుదలని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, చెట్టు పడిపోయిన ఆకులు సేంద్రీయ పదార్థంతో నేల ను సుసంపన్నం చేస్తాయి, నేల సంతానోత్పత్తిని మెరుగు పరుస్తాయి, మొక్కల పెరుగుదలకు తోడ్పడతాయి.

**ఔషధ ప్రయోజనాలు..** సాంప్రదాయ ఆయుర్వేద, యునాని, జానపద ఔషధలలో ఉపయోగించే మొక్క వివిధ భాగాలతో, సిరిస్ చెట్టు



దాని ఔషధ గుణాలకు విలువైనది. బెరడు, ఆకులు, విత్తనాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్, అనాల్జేసిక్ లక్షణాలతో కూడిన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటాయి, ఇవి జ్వరం, చర్మ రుగ్మతలు, జీర్ణ సమస్యలతో సహా అనేక రకాల వ్యాధుల చికిత్సకు విలువైన నివారణలుగా చేస్తాయి.కలప వుడ్క్రాఫ్ట్: సిరిస్ చెట్టు యొక్క కలప దాని మన్నిక, బలం, చక్కటి ధాన్యం కోసం విలువైనది, ఇది ఫర్నిచర్ తయారీ, నిర్మాణం, వుడ్క్రాఫ్ట్ కోసం ఇష్టపడే ఎంపిక. దీని కలప ఫర్నిచర్, ఫ్లోరింగ్, క్యాబినెట్, అలంకార వస్తువులతో సహా అనేక రకాల ఉత్పత్తులను రూపొందించడానికి ఉపయోగించబడుతుంది, వాటి సౌందర్య ఆకర్షణ మరియు దీర్ఘాయువు కోసం విలువైనది. అదనంగా, చెట్టు కొమ్మలను బుట్టలు అల్లడం, సాధనాల తయారీ వంటి చేతిపనులలో ఉపయోగిస్తారు. గాంధీనగర్ యూత్ సభ్యులు అవిరెండ్ల.సందీప్ కుమార్, ఉబ్బపల్లి రాజు.ఉబ్బపల్లి పవన్. కందిగంటి.సైదులు, ఎస్కే.రూహిద్ కంది కండి.విష్ణు. కందిగంటి రాజా. దైద శ్రీకాంత్. వేముల నరేందర్ పాల్గొన్నారు.

## బీసీ కుల గణన నిర్వహించాలి

**- పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**మునగాల జూలై 10(నినాదం న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్నా బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ యాదవ్ బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులగనన చేసి స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చిన విధంగా బీసీ కుల గణన చేయాలని ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. గత ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి సహకరించారు కాబట్టే అధికారంలోకి వచ్చిందని,ప్రభుత్వ కార్పొరేషన్ పదవులలో అలాగే మంత్రి పదవులలో బీసీలకు అత్యధికంగా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వృద్ధులకు అన్నదానం

**చింతపల్లి, జూలై 10 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బుధవారం బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆరెకటి మురళి అన్నదాత కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు భోజన వసతిని కల్పించారు. వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం తన అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెకంటి సాయి, భగత్ , ఇరిగి కోటీశ్వర్, ఇరిగి శివ, గోవిందు శివ, జర్పుల కృష్ణ , పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం



**అల్వాల్, జూలై, 10 (నినాదం న్యూస్)**
మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి పనులపై బోయినపల్లి లోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అధికారులు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, అధికారులు ఎంటమాలజీ. రెవెన్యూ. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కాలనీలలో రోడ్లు. డ్రైనేజీ. పనులు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కాలనీలలో కుక్కల బెడద నుండి కాలనీ వాసులకు పిల్లలకు పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. అధికారులు. టిఆర్ఎస్ నాయకులు మీనా. డోలి రమేష్, రాము యాదవ్, జగదీష్ గౌడ్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు

# అధిక వడ్డీతో అగమవుతున్న సామాన్యులు

**వడ్డీలకు వడ్డీ వసూలు కట్టకుంటే ఆస్తులు లాక్కుంటున్న వైనం - న్యాయం చేయాలి అంటున్న బాధితుడు**

**భీమదేవరపల్లి జులై 10 (నినాదం న్యూస్)**



డబ్బు అవసరాలు ఆసరాగా చేసుకుని అప్పులిచ్చి వడ్డీలకు వడ్డీలు వసూలు చేస్తూ సామాన్యుల ఆస్తులు లాక్కుంటున్న వడ్డీ వ్యాపారి ఆగడాలతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ గ్రామానికి చెందిన బాధితుడు ఏమునూరి సంపత్ మీడియా ముందుకు వచ్చి గోడు వెళ్లబోసుకున్నాడు. బాధితుడు సంపత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గట్ల నర్సింగపూర్ గ్రామానికి చెందిన ఓ వడ్డీ వ్యాపారి చుట్టూ పక్కల గ్రామాల్లో అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నాడు. వందకు రూ.5 నుండి రూ.10 వరకు వడ్డీని ముక్కుపిండి వసూలు చేస్తున్నాడు. వడ్డీకి వడ్డీ వేసి అప్పులు తిరిగి చెల్లించకుంటే బాధితులకు ఉన్న ఆస్తులు రాయించుకుని వాళ్ళను అక్కడనుండి తరిమేస్తున్నడని వాపోతున్నాడు. తాను రూ. 3 లక్షలు అతని దగ్గర అప్పు తీసుకుంటే వాటికి వడ్డీలకు వడ్డీ లెక్కించి రూ.9 లక్షలు ఇవ్వాలని బెదిరిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. మా కుటుంబ సభ్యులకు చెందిన ఇల్లు దౌర్జన్యంగా ఆక్రమించి అప్పు చెల్లించకుంటే ఆ ఇల్లు సదరు వడ్డీ వ్యాపారి పేరా రాయాలని భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపాడు. బెదిరింపులతో సంతకాలు చేయించుకుని ఇప్పుడు మా కుటుంబ సభ్యులను ఇంట్లోకి రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.మా పై కేసులు పెట్టె ప్రయత్నం చేసాడని వాపోయాడు. ఆ వడ్డీ వ్యాపారి బాధితులు ఇంకా మండలంలో చాలా మంది ఉన్నారని, అతని ఆగడాల నుండి తమని రక్షించాలని సంపత్ వేడుకుంటున్నాడు. వడ్డీలకు వడ్డీలు వసూలు చేసి ఆస్తులు లాక్కుంటున్న వారి బారి నుంచి సామాన్య ప్రజలను రక్షించి సదరు అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు పలువురు కోరుతున్నారు.



## మరకత శ్రీ లక్ష్మీ గణపతి ప్రత్యేక పూజలు

**అల్వాల్, జులై, 10 (నినాదం న్యూస్)**
మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం కన్నాజిగూడ లో ప్రపంచంలోనే అరుదైన అత్యంత విశిష్టమైన మరకతను మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి వేకువ జామున సుప్రభాత సేవ 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు, లక్ష్మీ గణపతి , మహాలక్ష్మి మూల మంత్ర హవనం ఇత్యాది పూజలు బుధవారం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్థలసేకరణ జరుగుతుందని, ఖర్చుతో కూడుకున్న పని అని దాతలు ఈ మహా యజ్ఞానికి తోడ్పడు అందిస్తారన్నారు. నమ్మకంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన తెలియచేశారు. పరిసర ప్రాంతాలలో ఉన్న వారు కుటుంబంలో ఒక్కొక్కరికి 111/ రూపాయలు మాత్రమే చెల్లించి స్వామివారికి కృపకు పాత్రులు కావాలని ,ఆయన భక్తులను కోరారు. అన్నప్రసాద వితరణ యధావిధిగా కొనసాగుతున్నదని, వారి గోత్రనామాలను దర్బారు సేవలో స్వామివారికి తెలియజేసి వారి కి ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు, అందజేస్తారని తెలియపరిచారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డీఎస్సీని వాయిదా వేయాలి

**అనంతగిరి మండల టిఆర్ఎస్ నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్**

**కోదాడ, జులై 10 (నినాదం న్యూస్):**



వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షకు సన్నద్ధం కాలేకపోయారని , ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు డీఎస్సీ పరీక్షను కొద్ది రోజులు వాయిదా వేయాలని అనంతగిరి మండల టిఆర్ఎస్ నాయకుడు మట్టపల్లి పుల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు డీఎస్సీ ప్రకటించి జీవితంలో ఆశలు చిగురించేలా చేసిందని, కానీ ప్రిపరేషన్కు తక్కువ సమయం ఉండడంతో నిరుద్యోగుల ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గ్రూప్ 2 పరీక్షకు డీఎస్సీ పరీక్షకు మధ్య సమయం తక్కువగా ఉండటంతో నిరుద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని కోరారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

**గరిడేపల్లి జూలై 10(నినాదం ):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో జోగు పిచ్చిరెడ్డి (టీచర్) 36వ వర్ధంతి సందర్భంగా తన ఫౌండేషన్ ద్వారా తండ్రులను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు చెందిన ఇద్దరు ఆడపిల్లలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ జోగు శ్రీనివాసరెడ్డి,కోశాధికారి అరవింద్ రెడ్డి,రవీందర్ రెడ్డి,చందా సైదిరెడ్డి,నాగిరెడ్డి,ఘంట సోమిరెడ్డి, రవి,కుర్రివెంకన్న,పిచ్చయ్య,ఉపేందర్,కార్తీక్, పకీర్ సైదులు,రమేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథ పాలెంలో లోకాయుక్తా అధికారి పర్యటన

**- పూర్వం అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ**

**-అదే స్థలంలో నేషనల్ హైవేకు అనుమతి**



**ఖమ్మం జూలై 10, ( నినాదం న్యూస్ )**

ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలంలోని చింత గుర్తి, కోయ చెలక రెవెన్యూ గ్రామాల పరిధిలోని పీర్ల గుట్టను అనుమతులకు మించి అక్రమంగా తవ్వి , మట్టిని తరలించుకొని పోతున్న విషయమై వచ్చిన ఫిర్యాదు పై గతంలో నే విచారణ తలపెట్టిన లోకాయుక్త విచారణ అధికారి మ్యాత్యు కోషి బుధవారం నాడు రఘునాథపాలెం మండలంలో మరోసారి పర్యటించారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉండగా , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ చేసిన ఫిర్యాదులపై విచారణ జరిపిన సందర్భంగా ఫైన్ విధించిన ఉదంతం విధితమే . కాగా ప్రభుత్వం మారిన మారని అక్రమార్కుల వైఖరి , అధికారుల సమన్వయ లోపం కారణంగా నేషనల్ హైవే కోసం పీర్ల గుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు పక్క దారి పడుతున్న విషయమై మరోసారి విచారణ నిర్వహించడానికి రఘునాథపాలెం మండలం లో పర్యటించి , ఆయన విచారణ చేపట్టారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ , ఏడి మైన్స్ , మండల తాసిల్దార్ , సర్వేయర్ లు వెంట రాగా లోకాయుక్త విచారణ అధికారి మ్యాత్యూకొషి విచారణ తలపెట్టారు. స్థానిక వివిధ శాఖ అధికారులు ఎక్కడ నుంచి ఎక్కడ వరకు అనుమతులు ఇచ్చారు ? అనే విషయంపై స్పష్టంగా వివరణలు ఇవ్వకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా అనుమతి ఇచ్చిన చోట కాకుండా మరోచోట త్రవ్వకాలు జరగకుండా ,సరిహద్దులను నిర్ణయించి , చెక్ పోస్ట్ లను ను ఏర్పాటు చేయాలని తన వెంట వచ్చిన అధికారులను ఆయన సూచించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రూ నాయక్ మాట్లాడుతూ కొందరు అక్రమార్కులు మట్టి మాఫియాగా తయారై , ఒక చోటా అనుమతులు తీసుకొని మరోచోట అక్రమంగా మట్టిని త్రవ్వుతూ తరలించు కొని పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు సమన్వయ లోపంతో మిన్న కుండి పోతున్నారని విమర్శించారు. గతంలోనే ఫైన్ వేసినప్పటికీ , నేషనల్ హైవేకు అప్పగించిన అక్రమార్కుల వైఖరి ఏ మాత్రం మారలేదని , లోకాయుక్త తో పాటు స్థానిక మైన్స్ , సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ , తాసిల్దార్ వంటి అధికారులు దీనిపై దృష్టి సారించి , తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడి సమస్యలను పరిష్కరించకుండా కొత్తా గా అనుమతులు మంజూరు చేయకూడదని పేర్కొన్నారు . ఇదిలా ఉండగా ఇక్కడ తమకు భూములు ఉండగా తమ భూముల్లో కూడా అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్నారని , సరిహద్దులను నిర్ణయించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని ఫలితంగా తాము అనేక సమస్యలు ఎదుర్కోవటంతో పాటు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తూ బాధితులు ఖాజా అబ్దుల్ రెహమాన్ , జావిద్ పాషా , జూనెద్ పాషా , ముజా హిద్ పాషా, వహీద్ పాషా లు లోకాయుక్త విచారణ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్ , ఉపేంద్ర బాయి, డి. నాగేశ్వరరావు, షేక్.నజిమా , కిషన్ నాయక్ ,రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు అందజేత

**కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, జూలై 10 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు గత సంవత్సరము పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థి విద్యార్థులను అభినందిస్తూ బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ శేషగిరి ఆధ్వర్యంలో నగదు పురస్కారం అందజేశారు. గుంటుపల్లి శ్రీనివాసరావు, గుడివాడ సురేష్, సురేంద్ర సహకారంతో ఒక్కొక్క విద్యార్తికి 5వేల రూపాయలు నగదును బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పోరేట్ విద్యార్థులకు దీటుగా పరీక్షలలో ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, మురలీకృష్ణ, లక్ష్మణ్, వినయ్ కుమార్, శంకర్, ప్రతాపరెడ్డి, వెంకట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి అండ ఏఐటియుసి

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**

**చేవెళ్ల జులై 10(నినాదం న్యూస్):-**

కార్మిక వర్గ పక్షపాతిగా కష్టజీవులకు అండగా నిలబడి దేశంలో రాష్టంలో నిరంతరం వారి పక్షాన పోరాడుతున్న ఏఐటియుసి సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేద్దాము అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు చేవెళ్ల పట్టణంలోని భూ పోరాట కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను తుంగలో తొక్కి యాజమాన్యాలకు అనుకూలమైన చట్టాలను అమలు చేయడానికి కార్మిక చట్టాలను కోడ్ లోకి మార్చి కార్మికులకు హక్కులే లేకుండా చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. గత 16 నెలలుగా కష్టజీవులు పేదవాళ్లు ఇళ్ల స్థలాలు లేక గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాల్సిన ప్రభుత్వం కేటాయించకపోగా గుడిసేవాసులపైన దౌర్జన్యాలకు దిగడం బాధాకరమని ఆయన మండిపడ్డారు. భూ కబ్జాదారులు భూములను ఆక్రమిస్తే అండగా నిలబడే పోలీసులు పేదవాళ్లు జానెడు జాగ్రత్త కోసం పోరాటం చేస్తే మాత్రం పోలీసులు కేసులు పెట్టి అరెస్టులు చేయడం ఏమిటని ఆయన నిలదీశారు. ఈ రాజ్యం ఎప్పుడు భూ కబ్జాలు చేసే వారి పక్షాన దోపిడీదారుల పక్షాన ఉంటుంది తప్పితే పేదల పక్షాన నిలబడడం ఈ రాజ్యం ఎప్పుడో మరిచిపోయిందని ఆయన అన్నారు. అనంతరం సన్మానము జిల్లా అధ్య క్షులు కే రామస్వామికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తొలిసారి చేవెళ్లకొచ్చిన పానుగంటి పర్వతాలు జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన వడ్ల సత్యనారాయణ వనంపల్లి జైపాల్ రెడ్డిలకు చేశారు. సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి మక్బూల్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మహిళా నాయకురాలు మంజుల జిల్లా కౌన్సిల్ సభ్యులు శివయ్య శివ మీనాక్షి సీనియర్ నాయకులు శౌ రీలు గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ లలిత విజయమ్మ సావిత్రి యాదమ్మ సుగుణమ్మ కృష్ణ యాదగిరి ఆనందం తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డిజిల్లా అధ్యక్ష,కార్యదర్శి కే.వై ప్రణయ్. శంకర్**

**చేవెళ్ల జూలై 10(నినాదం న్యూస్):-**

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష,కార్యదర్శిలు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ప్రణయ్, బి. శంకర్‌లు పిలుపునిచ్చారు. బుధవారం చేవెళ్ళ పట్టణ కేంద్రంలో కళాశాలలో కరపత్రాలు పంపిణీ చేసి ఈ నెల 22న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 6 సంవత్సరాలు గా స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 730కోట్ల రూపాయల విడుదలచేయాల్సి ఉండగా ప్రభుత్వం ఇప్పటికి చేయలేకపోయిందని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 7నెలలు గడుస్తున్నా విద్యారంగం పై ప్రభుత్వ విధి విధానాలు విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. నేటికీ విద్యా శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యా శాఖ మంత్రి లేకుండా విద్యారంగ పరివేక్షణ ఎలా జరుగుతదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలో విద్యార్థులకు చెల్లించాల్సిన 730 కోట్ల రూపాయలు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు,చరణ్,శ్రీకాంత్,సహాయ కార్యదర్శిలు శ్రీకాంత్ స్టాలిన్, అరుణ్ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, శ్రీను, డివిజన్ నాయకులు సాయి,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించాలి

**-ఇన్చార్జ్ ఎంపిడిఓ శ్రీనివాసరావు**

**ఆళ్లపల్లి జూలై 10 నినాదం న్యూస్**



మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో బత్తిన శ్రీనివాసరావు కోరారు. పాఠశాలల్లో బుధవారం వన మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించి పనులలో నాణ్యత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, శాంతరావు, పంచాయతి కార్యదర్సులు పనింద్ర, సతీష్, ప్రవీణ్ ,అన్వేష్, నాగరాజు, జబ్బర్, త్రివేణి, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల గొత్తి కోయ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై రతీస్

**ఆళ్లపల్లి జూలై 10 నినాదం న్యూస్**

మండల పరిధిలోని బాటన్న నగర్ అటవీ ప్రాంతంలోని గొత్తి కోయ గ్రామాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రతీస్ బుధవారం సందర్శించి గొత్తి కోయ ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. తదనంతరం గొత్తికోయ గ్రామస్తులతో మాట్లాడుతూ... అటవీ ప్రాంతాల్లో గడ్డి పెరిగి దోమలకు నివాసంగా మారుతుందని. ఆ దోమలు కుట్టడం ద్వారా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు సోకిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని, లేదంటే ప్రాణాల మీదికి వస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజానీకానికి పోలీసులు అండగా ఉంటారని, కొత్త వ్యక్తులు ఎవరైనా తారసపడితే వెంటనే స్థానిక పోలీస్ శాఖ సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేడు లయన్స్ క్లబ్ మిర్యాలగూడ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

### హాజరు కానున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి , ఎమ్మెల్యే బిఎల్ఆర్‌లు - గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కర్నాటి రమేష్



**మిర్యాలగూడ, జులై 10:- (నినాదం న్యూస్)** లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ గోల్డెన్ జూబ్లీ వేడుకలు, 51 సంవత్సరపు లయన్స్ క్లబ్ మిర్యాలగూడ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఈనెల 11న రాత్రి 7 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవి గ్రాండ్ లో నిర్వహిస్తున్నట్లు గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో కర్నాటి రమేష్ విలేకరులతో మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, అతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా మాజీ జిఏటి కోఆర్డినేటర్ అమరేందర్‌రెడ్డి గోలి, డిస్టిక్ రెండవ వైస్ గవర్నర్ కెవి.ప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులు మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేఎన్.ప్రసాద్, మాజీ డిస్టిక్ గవర్నర్ రఘుపతి నేతి, మాజీ డిస్టిక్ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డి, ఆహ్వానితులుగా డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ శివ శంకర్ రావు సింహాద్రి, డిస్టిక్ క్యాబినెట్ కోశాధికారిగా టి మురళీధర్ రెడ్డి, ఇన్స్టాలేషన్ కమిటీ చైర్మన్ గా మొక్కపాటి వెంకటేశ్వరరావు, కమిటీ కో చైర్మన్ గా పాశం రవీందర్‌రెడ్డి, హాజరుకానున్నట్లు కర్నాటి రమేష్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ 51వ కార్యవర్గం అధ్యక్షులుగా యానగండ్ల లింగయ్య, కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయనున్నట్లు అదే విధంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ గత 50 సంవత్సరాల నుండి కార్యవర్గంలో అధ్యక్షులుగా వివిధ బాధ్యతలు నిర్వహించిన లయన్స్ లీడర్లు గోల్డెన్ జూబ్లీ వేడుకలలో ప్రత్యేకంగా హాజరు కానున్నట్లు కర్నాటి రమేష్ తెలిపారు. ఈ వేడుకలకు డాక్టర్ జాడీ రాజు, కె.కృష్ణారెడ్డిలు మాస్టర్ ఆఫ్ సెర్మనీగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

## రేవంత్ రాజ్యంలో అడుగడుగునా అవమానాలు.. ఎస్సీ, బీసీ మంత్రుల పట్ల వివక్షపై బాల్క సుమన్ ఆగ్రహం

**హైదరాబాద్:**రేవంత్ రాజ్యంలో అడుగడుగునా అవమానాలు, అవహేళనలు చోటు చేసుకుంటున్నాయని, ఎస్సీ, బీసీ మంత్రుల పట్ల వివక్ష కొనసాగుతోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మంచిగా చూస్తది. అందరికీ అవకాశాలు ఇస్తదని ముచ్చట్లు చెబుతున్నాడు. కానీ ఆచరణలో రవ్వంత కూడా చూపించడం లేదు. కేబినెట్‌లోని ఎస్సీ, బీసీ మంత్రులకు అవమానాలు జరుగుతున్నాయి. యాదాద్రిలో దేవుడి సాక్షిగా ఉద్దేశపూర్వకంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు చిన్నపీట వేసి కూర్చోబెట్టారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్దపీటల్లో కూర్చున్నారు. అక్కడ ఎస్సీ, బీసీ మంత్రులకు అవమానం జరిగింది. నిన్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం సందర్భంగా సేమ్ సీన్ రిపీట్ అయిందని బాల్క సుమన్ గుర్తు చేశారు. బల్కంపేట ఎల్లమ్మ సాక్షిగా పొన్నం ప్రభాకర్‌కు అవమానం హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బల్కంపేట ఎల్లమ్మ సాక్షిగా అవమానం జరిగింది. అధికారులు రిసీవ్ చేసుకోలేదు. ప్రోటోకాల్ పాటించలేదు. డివైడర్ మీద కూర్చొని నిరసన తెలిపిన పరిస్థితి. రేవంత్ కేబినెట్‌లోని ఎస్సీ, బీసీ మంత్రులకు ఉద్దేశపూర్వకంగా అవమానాలు జరుగుతు న్నాయి. ఎస్సీ, బీసీ అధికారులకు కూడా అవమానాలు జరుగుతున్నాయి. అశ్వరావుపేట ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన మరణ వాంగ్మూలంలో పేర్కొన్న అంశాలు వార్తలుగా వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో, రేవంత్ రాజ్యంలో కుట్ర పూరితమైన విధానం కొనసాగుతోంది అని మండిపడ్డారు. రేవంత్ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారు.. ఇటీవల నియమించిన 35 కార్పొరేషన్లలో సామాజిక న్యాయం లేదు. రేవంత్ పరిపాలనలో ఎక్కడా కూడా సామాజిక సమతూకం అసలే లేకుండా పోయింది. రేవంత్ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారు. నేను సేవకుడిని అందరికి మంచి పరిపాలన అందిస్తాను, కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు రేవంత్ రెడ్డి.

# కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్



**కాగజ్ నగర్ జులై 10 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో సిఐటియు ఆల్ ఇండియా పిలుపు మేరకు కార్మికులందరూ దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా డిమాండ్ డే సందర్భంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు . అనంతరం కాగజ్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు .డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్.మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రైవేటికరణ విధానాలను వేగవంతంగా అమలు చేయుటకు పూనుకున్నదని కార్పోరేట్ మతోన్మాదుకు లాభాలు కట్ట బెట్టేందుకు నిశ్చయంగా ఉంది. కాబట్టి కేంద్ర బీజేపీ విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉదృతం చేయాల నీ పిలిపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయలేనీ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000/-లు నిర్ణయించాలి. సమాన పనికి - సమాన వేతనం ఇవ్వాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి. 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీఓలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. హాస్పిటల్ ను ఇతర ప్రాంతాల కు తరలించ కుండా కాగజ్ నగర్ లోనే నూతన భవననిర్మాణము చేపట్టాలని, ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలి. కనీస వేతనం అమలు చేయాలి. అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి విఓఏ, వైద్య, ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీమ్లలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి,




చట్టాలు అమలు చేయాలి. జీఓ నెం.5ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు పెంచాలి. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఆలోపు ఆంధ్రప్రదేశ్ లో చెల్లిస్తున్నట్లుగా వారితో సమానంగా వేతనాలు ఇవ్వాలి. ఈపిఎఫ్ చెల్లింపులో జాప్యం చేసిన వారికి జరిమానాలను తగ్గించడాన్ని ఉపసంహరించుకోవాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ చెల్లించాలి. 14. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ఈపిఎస్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ రూ.9,000/- లకు తగ్గకుండా చెల్లించాలి. భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలి. కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలి. హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. హిట్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి.పశు మిత్రలను కార్మికులుగా గుర్తించాలి. పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి. కోస్టా చట్టాన్ని రద్దు చేయాలి ఆర్ టిసి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స నందర్నీ అర్హతలను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలి. తెలంగాణ మీ-సేవా ఉద్యోగులకు జీఓ నెం.60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి. డిమాండ్ చేశారు. %జఔబ% జిల్లా ఉపాధ్యక్షులు %=%. త్రివేణి. శంకర్ జిల్లా సహాయ కార్యదర్శి %చీ%. పద్మ నాయకులు సంజీవ్. మల్లేశ్వరి. మంచశీల. జరీనా. కుమారి. కృష్ణవేణి. తదితరులు పాల్గొన్నారు

## డిమాండ్స్ డే సందర్భంగా కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని తహశీల్దారుకి వినతి

**మునగాల,జులై 10 (నినాదం న్యూస్):** డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మునగాల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ అంజనేయులకు బుధవారం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి గత పదేళ్లు గా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు పూనుకుంటుందని ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 4 లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కార్మికులకు నష్టదాయకం చేసే ఈ లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఐకెపి విఓఏ, అంగన్ వాడి వైద్య ఆరోగ్య రంగాలతో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని మల్టీ పర్పస్ విధానా న్ని రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ బోర్డు కార్డులను రెన్యువల్ చేయాలి, కొత్తవారిని బోర్డులో నమోదు చేసుకోవాలి, హమాలి




ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ను ఏర్పాటు చేయాలి, హిట్ అండ్ రన్ రద్దు చేయాలని విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్స్ అందరిని అర్హతలు బట్టి ప్రమోషన్ ఇవ్వాలని. ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలని కనీస వేతనం అమలు చేయా లని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు బుర్రి శ్రీరాములు, రైతు సంఘం మండల నాయకులు వెంకటాద్రి తో పాటు కిన్నెర వెంకన్న,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వాణి, అనిత, వనిజ, మధ్యాహ్న భోజన కార్మికులు బి మంగమ్మ,జి ధనమ్మ,ఎస్ లింగమ్మ, ఐకెపి విఓఏ ఉమారాణి,సామ్రాజ్యం, చిన్న సైదులు, లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు, వర్కర్స్, గురువమ్మ, ఉదయమ్మ, బిల్డింగ్ వర్కర్స్ షేక్ దస్తగిరి, నాగరాజు, ఆంజనేయులు, రమేష్, జిపి వర్కర్స్ ఎల్ నాగరాజు, వి వెంకటేశ్వర్లు, ఎం వెంకన్న,రామారావు, గోపిరెడ్డి, వస్త్రం, సాగర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.